ఓట్లు మావే.. గెలుపు మనదే..!

చేవెళ్ల ఎన్నికలో బీసీల నినాదం ఇదేనంటున్న బీసీ సంఘాలు
వెనుకబడిన వర్గంగా ముద్రను చెరిపేసుకుందామని పిలుపునిస్తున్న నేతలు

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైందని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఓట్లు మావే.. గెలుపు మనదే.. నినాదంతో చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో ముందుకు సాగుదామని నేతలు పిలుపునిస్తున్నారు. వెనుకబడిన వర్గంగా ముద్ర వేసుకుని రాజకీయంగా వెనుకబడిపోవద్దని సూచిస్తున్నారు. రాజ్యాధికారం ఉంటేనే సబ్బండ వర్గాల ఆశలు, ఆశయాలు నెరవేరుతాయని వారు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు ఎదురైన కష్టాలు, నష్టాలను కండ్లారా జూశామని.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించుకుందామని చెబుతున్నారు. బీసీల శక్తి, చైతన్యం అంటే ఎట్లుంటదో రుజువు చేసేందుకు 'కాసాని' రూపంలో వచ్చిన అవకాశాన్ని బీసీలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

- రంగారెడ్డి, మే 2(నమస్తే తెలంగాణ)

బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కు దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం.

– ప్రమోద్, బిల్‌కల్, మర్పల్లి

బీసీలపై అభిమానాన్ని చాటుకున్న కేసీఆర్

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. బీసీల గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది. కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

– అంజయ్యగౌడ్, రావులపల్లి, మర్పల్లి

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బీఆర్ఎస్ అభ్యర్థి, బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు ఎంపీ ఎన్నికల్లో కేసీఆర్ 50 శాతం సీట్లు కేటాయించడం సంతోషకరం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై మంచి అనుభవం ఉన్న కాసానిని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

– నక్క శ్రీనివాస్‌గౌడ్, బీసీనేత, షాబాద్

బీసీల సత్తా ఏంటో చూపెట్టాలి

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా ఏంటో చూపెట్టాలి. గత 40 ఏండ్లుగా బీసీల సమస్యలపై పోరాటం చేస్తూ, 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 50 శాతం మంది బీసీ ఓటర్లే ఉన్నారు.

– గాదం సత్తయ్య, బీసీ నాయకుడు, షాబాద్

కాసానికే మా ఓటు

బడుగు వర్గాల నేత, మాజీ సీఎం బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గారికే మా ఓటు. ఈ ప్రాంత ప్రజల బాగోగులు తెలిసిన నేత, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలవడం ఖాయం. గతంలో ఈ పార్టీపై గెలిచిన నేత మరో పార్టీకి వెళ్లడం దురదృష్టకరం. ఆయన రాజకీయానికి నూకలు చెల్లినట్టే.. మాజీ సీఎం కేసీఆర్‌కు ఉన్న పట్టుదల మన రాష్ట్ర అభివృద్ధిలో ఎవ్వరికీ లేదు.

– రంగారెడ్డి, ప్రేమావతిపేట, రాజేంద్రనగర్ నియోజకవర్గం

మళ్లీ బీఆర్ఎస్ రావాలి

తెలంగాణ బాధలు తీరాలంటే మళ్లీ బీఆర్ఎస్ రావాలి. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీలూ సక్రమంగా అమలులో లేవు, ప్రస్తుతం అంతా గడ్డు కాలం వచ్చేసింది. సీఎం రేవంత్‌రెడ్డికి పాలించే సత్తా లేదు, ఓట్ల కోసం ఆయన ఊర్లలో మాయమాటలు చెబుతున్నారు. అయినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.

– దస్తగిరి, గుత్తేదార్, శాస్త్రీపురం, రాజేంద్రనగర్ నియోజకవర్గం

బీసీలు ఏకతాటిపైకి వచ్చి.. కాసానిని గెలిపించుకుందాం

ఈ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీ అందించి బీసీల సత్తా చాటుతాం. బీసీలు ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీలు ఏకమై అగ్రవర్ణాల రాజకీయ నాయకులను గతంలో గెలిపించుకుంటే వారి వల్ల బీసీలకు ఎలాంటి లాభం జరుగలేదు.

– మల్లేశం, మాజీ సర్పంచ్, హాజీపూర్, యాలాల మండలం

బీసీల ఐక్యత చూపించాల్సిన సమయం ఆసన్నమైంది

తెలంగాణవ్యాప్తంగా 6 సీట్లలో బీసీలకు బీఆర్ఎస్ అవకాశం కల్పించింది. పార్టీలకతీతంగా బీసీలందరూ ఏకమై చేవెళ్లలో గెలుపు బావుటా ఎగురవేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపుదాం. కాసానిని గెలిపించుకుంటేనే బీసీల్లోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుంది. బీసీల సత్తా చూపిస్తాం. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

– తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, యాలాల మండలం

ఎంపీ ఎన్నికల్లో కాసానికి పట్టం

బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయి. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు కనీసం రైతు బంధును కూడా వేయలేకపోతున్నది. రైతులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది. కాసానిని ఎంపీగా గెలిపించుకుంటాం.

– బుచ్చయ్య, జేఏసీ కో కన్వీనర్, కులకచర్ల మండలం

బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం

బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం జరుగుతుంది. దళితులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చేందుకు గత ప్రభుత్వం రైతు బంధు, దళిత బంధు వంటి మంచి పథకాలను ప్రవేశపెట్టింది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతు బంధు, దళిత బంధు రెండు కూడా బందు అయ్యాయి. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం.

– వెంకటయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మాజీ అధక్షుడు, కులకచర్ల

బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు

బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు. మన ఓట్లు మనమే వేసుకుందాం. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుందాం. బీసీ ఉద్యమ నేతకు బాసటగా నిలబడుదాం. బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం. పార్లమెంట్‌లో బడుగుల గళం వినిపించాలంటే కాసానిని గెలిపించుకుందాం. బీసీలకు అవకాశాలు రావడం అరుదు.

– జమాల్పూర్, ఆరె కటిక సంఘం రాష్ట్ర సలహాదారు

కాసాని గెలుపునకు కృషి చేద్దాం

చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి బీసీ ఇంటి గడప తడుదాం. ఓటర్‌కు దండం పెట్టి బీసీకి ఓట్లు వేద్దామని కంకణబద్ధులమై పనిచేద్దాం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను విస్మరించారు. వారికి బుద్ధి చెప్పాలంటే కాసానిని గెలిపించుకోవడం ముఖ్యం. అందరం ఒక్కటై చేవెళ్ల పార్లమెంట్ నుంచి బీసీ రాజ్యాధికార బావుటా ఎగురవేద్దాం.

– జహంగీర్‌జీ, ఆరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు

బీసీల గొంతుక పార్లమెంట్‌లో వినిపిద్దాం

బీసీల పక్షాన పోరాడే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌లో బీసీల గొంతుకను వినిపిద్దాం. స్వార్థ రాజకీయాలతో తమ ప్రయోజనాలను చూసుకునే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు బుద్ధి చెప్పేలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కాసాని గెలుపుతో బీసీల ప్రాధాన్యత పెరుగుతుంది.

– ఉప్పటూరి మధుకుమార్, చందానగర్

కాసాని గెలుపు ఖాయం

బూటకపు హామీలతో గెలిచిన కాంగ్రెస్‌ను ఖతం పట్టించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఒక్కటవ్వాలి. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు ఖాయం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏండ్లుగా పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం. కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం.

– కోటా సతీష్, చందానగర్

'కాసాని' గెలుపు ఖాయం

రంగనాయకుల కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ యాతం వపన్ కుమార్ యాదవ్

బడంగ్‌పేట, మే2: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాలనీలలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నామని ప్రజలు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అంటున్నారని తెపారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకొని ఇప్పటికి అతిలేదు గతి లేదన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పవన్ అన్నారు. బీసీ నాయకుడిని తప్పకుండా గెలిపించుకుంటామని తెలుపుతున్నారన్నారు. కేసీఆర్ ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. కేసీఆర్ సార్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

గూడూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్, బీజేపీల డిపాజిట్లు గల్లంతే...

కందుకూరు, మే 2: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ గ్రామాల్లో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జానేశ్వర్ ముదిరాజ్ విజయం కోసం ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 420 హామీలను ఇచ్చిందని వాటిని అమలు చేయాలని కోరారు. కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపిస్తే పేదల గొంతుకై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాడని పేర్కొన్నారు. కాసానిని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్,ఎంపీటీసీ కాకి రామయ్య, మాజీ సర్పంచ్‌లు శ్రీలత శ్రీహరి, కాసుల రామక్రిష్ణారెడ్డి, కాకి ఇందిరమ్మ, బుడ్డోల్ల నరేందర్ గౌడ్, ఆనేగౌని దామోదర్‌గౌడ్,గణేశ్,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, గుయ్యాని సామయ్య, పొట్టి ఆనంద్, రామక్రిష్ణ, ప్రకాశ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి. దేశం క్రిష్ణారెడ్డి, అలీ, జైపాల్,నవీన్ కుమార్, హనుమంతు యాదవ్, లక్ష్మణాచారి, షకీల్, దస్తగిరి, నర్సింహ,శేఖర్ పాల్గొన్నారు.

బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు

మాట్లాడుతున్న టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

మన్సూరాబాద్, మే 2: కేంద్రంలో నరేంద్రమోదీ సర్కార్ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడమే కాకుండా రిజర్వేషన్లను ఎత్తివేస్తుందని టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తెలిపారు. వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన సందర్భంగా గురువారం ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక వ్యతిరేకత అజెండాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లను శాశ్వతంగా ఎత్తివేసి అస్థిరత వాతావరణం సృష్టించే రహస్య ఎజెండాతో మోదీ సర్కారు ఉందన్నారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీ పీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సుజాతనాయక్, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, గజ్జి భాస్కర్‌యాదవ్, భీమిడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాతనగర అభివృద్ధే మజ్లిస్ లక్ష్యం

సైదాబాద్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ

సైదాబాద్, మే 2 : పాత నగర అభివృద్ధే మజ్లిస్ పార్టీ లక్ష్యమని, మళ్లీ గెలిపిస్తే కొత్తనగరంగా మారుస్తానని మజ్లిస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం సైదాబాద్, అక్బర్‌బాగ్ డివిజన్ల పరిధిలోని జయనగర్, ఫర్హాకాలనీ, ప్రెస్ కాలనీ, రోజ్‌ల్యాండ్ కాలనీ, ఎల్‌సీహెచ్ కాలనీ, సపోటాబాగ్, మామిడిరామయ్య నగర్, అక్బర్‌బాగ్, పల్టన్, దయానంద్ నగర్, ఆనంద్‌నగర్‌తో పాటు అనేక కాలనీల్లో ఇంటింటి ప్రచారాన్ని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్లిస్ పార్టీ పాతబస్తీ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉందని, భవిష్యత్‌లో కూడా ఉండటంతోపాటు వారికోసం పనిచేస్తుందన్నారు. మౌలికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన పాతబస్తీని కొత్తనగరంగా తీర్చిదిద్దటానికి తాము కృషి చేస్తున్నామన్నారు. తాము చేసిన అభివృద్ధి చూసి మజ్లిస్ పార్టీకి ఓట్లు వేయాలని, మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేయటానికి శ్రమిస్తామని, మజ్లిస్ పార్టీ పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, వివిధ డివిజన్లకు చెందిన మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న అసదుద్దీన్ ఒవైసీ

మరోసారి గెలిపించండి...

మలక్‌పేట, మే 2: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్న ఏకైక పార్టీ ఎంఐఎం అని, గాలిపటం గుర్తుకు ఓటేసి తనను మరోసారి ఎంపీగా గెలిపించాలని ఆ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం మూసారాంబాగ్ బస్తీలో ఆయన స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్తీ ప్రజలకు ఎంఐఎం ఎంతో అండగా, రక్షణగా ఉంటుందన్నారు. ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బలాల కృషితోనే మలక్‌పేటకు ఐటీ టవర్స్ వచ్చాయన్నారు. కార్యక్రమంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, పాత మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమీర్ వలీవుల్లాను గెలిపించాలి

సైదాబాద్, మే 2 : హైదరాబాద్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీర్ వలీవుల్లాను గెలిపించాలని కోరుతూ గురువారం ఐఎస్ సదన్ డివిజన్‌లోని వాణీనగర్ కాలనీ, పూర్ణోదయ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తి రాహుల్, టీపీసీసీ స్టేట్ ఓబీసీ నాయకులు వినయ్‌కుమార్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు అశోర్ రెడ్డి, వెంకటమ్మ, కోట్ల హర్థిక్, ఇందిర, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలి

కందుకూరు, మే 2: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు ఎంపీడీఓ సరితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు నెలల నుంచి కార్మికులకు బిల్లులు చెల్లిచడం లేదని తెలిపారు.

సీనియర్ సిటిజన్లకు హోం ఓటింగ్

మలక్‌పేట: నియోజకవర్గం పరిధిలోని మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్(58)లోని సీనియర్ సిటిజన్లు, పీడబ్ల్యూడీ ఓటర్ల హోం ఓటింగ్ ఈ నెల 3,4,6 తేదీల్లో జరగనుందని మలక్‌పేట ఏఆర్ఓ, ఏఎస్ జయంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 36 మంది హోం ఓటర్లు ఉండగా, వారిలో 25 మంది సీనియర్ సిటిజన్లు, 11 మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, పోలీస్ సిబ్బంది కోసం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పొందేందుకు గన్‌ఫౌండ్రీలోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో 3 నుంచి 8 వరకు ఏర్పాటు చేయనున్నట్లు జయంత్ తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

సైదాబాద్, మే 2 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీలోని ముషీరాబాద్ బాలుర మైనార్టీ గురుకుల పాఠశాల (టెమ్రీస్) విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించటంతో గురువారం విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహ అభినందించారు. 9.8 జీపీఏ సాధించి పాఠశాల టాపర్లుగా సిద్ధు, మహేశ్ నిలిచారు. సీనియర్ ఉపాధ్యాయులు బాల్‌రాజు, లింగస్వామి, వెంకన్న, అహ్మదీ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఆలస్యమవుతుందని ఆందోళన

హయత్‌నగర్, మే 2 : లోక్‌సభ ఎన్నికల శిక్షణకు హాజరైన సిబ్బందికి మధ్యాహ్న భోజనం ఆలస్యమవుతుందని ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన హయత్‌నగర్‌లో గురువారం మధ్యాహ్నం వెలుగుచూసింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా పరిధిలోని దాదాపు 600 మంది సిబ్బందికి లోక్ సభ ఎన్నికల నిర్వహణకు అధికారులు హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ స్కూల్ క్యాంపస్‌లో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ఎన్నికల సిబ్బందికి మధ్యాహ్నం సమయంలో 60 మందికి, వంద మందికి చొప్పున విడతల వారీగా భోజన ఏర్పాట్లు చేశారు. దీంతో మిగిలిన సిబ్బంది ఏకకాలంలో నిర్వాహకులు ఎన్నికల సిబ్బందికి భోజన వసతి కల్పించడం లేదని ఆందోళన చేపట్టారు. ఇప్పటికైనా ఎన్నికల ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు స్పందించి ఎన్నికల సిబ్బందికి సకాలంలో భోజన వసతి కల్పించాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం..

మలక్‌పేట, మే 2: సైదాబాద్ మండల రెవెన్యూ పరిధిలోని మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని స్థానికంగా ఉండే ఓ మహిళ ఆక్రమించేందుకు యత్నించగా, పోలీసుల సహాయంతో రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. స్థానికులు, రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం శాలివాహననగర్ పార్కు వెనుకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గతంలో విద్యుత్ శాఖ కార్యాలయానికి కేటాయించారు. కొన్ని కారణాలతో కార్యాలయాన్ని అక్కడ కాకుండా మరోచోట ఏర్పాటు చేయటంతో అప్పటి నుంచి స్థలం ఖాళీగానే ఉండిపోయింది. ఖాళీగా ఉన్న ఆ స్థలంపై కన్నేసిన ఓ మహిళ గురువారం సాయంత్రం జేసీబీ సహాయంతో చదును చేస్తుండటాన్ని గమనించిన స్థానికులు సైదాబాద్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు పోలీసుల సహాయంతో కబ్జాను అడ్డుకున్నారు.

హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కందుకూరు, మే 2 : ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైనట్లు రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తెలిపారు.చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ బొక్క జ్యోతి, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి. మాజీ ఉప సర్పంచ్ బొక్క సత్యనారాయణరెడ్డి,రవి, బొక్క హన్మంత్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, మర్రి శేఖర్‌రెడ్డి, సతీశ్ రెడ్డి,చెన్నాక్రిష్ణ,మహేందర్ పాల్గొన్నారు.

కృష్ణాదిశేషుకు దాసరి సేవారత్న అవార్డు



వనస్థలిపురం, మే 2 : కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు, సామాజిక సేవకుడు కృష్ణాదిశేషుకు దాసరి సేవారత్న 2024 అవార్డు లభించింది. నగరంలోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ప్రముఖ నటుడు మురళీమోహన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. సినిమాలు సామాజికి మాధ్యమాలుగా ఉండాలని సూచించారు.

హామీలను అమలు చేస్తాం

కందుకూరు, మే 2 : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని లేమూరు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర

వనస్థలిపురం, మే 2 : రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డి కుమార్తె మనీషాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్పొరేట్ దిగ్గజాల కోసమే కమలం పార్టీ

ఆర్కేపురం, మే 2 : దేశంలో కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే కమలం పార్టీ పనిచేస్తుందని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డిల నేతృత్వంలో టెలిఫోన్ కాలనీలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే నినాదం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేప భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఎల్లన్న, శ్రీకాంత్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, యాదగిరి, సాయి, జగదీశ్, పెద్దవూరె సైదులు, సుధాకర్‌రెడ్డి, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

ఉనికి కోల్పోతామనే బస్సు యాత్రకు అడ్డంకులు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్ చిత్తలూరు వెంకటేశ్వర్లు

మన్సూరాబాద్, మే 2: పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న బస్సు యాత్రకు వస్తున్న ప్రజాధరణకు కాంగ్రెస్, బీజేపీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని మాజీ కౌన్సిలర్ చిత్తలూరు వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఎల్బీనగర్, లింగోజిగూడెంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో తమ ఉనికిని కోల్పోతామనే భయంతో కాంగ్రెస్, బీజేపీ లు కుట్ర పన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రకు అడ్డంకులు సృష్టించారన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ చేసిన ఫిర్యాదుకు స్పందించిన ఎలక్షన్ కమిషన్‌కు ఈ మధ్య కాలంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు బీజేపీ నాయకులు అసభ్య పదజాలంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పాల్పడుతున్న దూషణలు ఎలక్షన్ కమిషన్‌కు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 16 సీట్లు ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, జక్క రాజిరెడ్డి, కూర గౌరీశంకర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

మలక్‌పేట, మే 2: దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ ఉద్యోగ మేళాకు 250కి పైగా ఉద్యోగ అవకాశాలతో 15 ఎంఎన్‌సీ కంపనీల ప్రతినిధులు హాజరవటంతో అవంతి కళాశాల విద్యార్థులతోపాటు దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, చాదర్‌ఘాట్, పాత బస్తీ, ఎల్‌బీనగర్, హయత్‌నగర్ ప్రాంతాలతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి సుమారు 500ల మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 175 మంది యువతను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు.